క॥ విను దుఃఖంబుల దిగఁ ద్రోచి, చినపురుషుఁడు సౌఖ్యసక్త * చిత్తుఁడు గాకా
దిన వైరాగ్యముఁ జెందిన, ననుపమమగు పరమపదము * నమ్మెయ్యుఁ జేర్చున్॥

క॥ ఫలకాంక్షి గాక నియతిం, జలిపిన నీయఖిలకర్మ * జాతంబును ని
ర్మలమోక్షపదముఁ జేర్చుట, గలుగు నవశ్యంబుఁ బుణ్య * కరణపరిపాటిన్॥ ౭

క॥ ఫలములు గోరక కర్మం, బులు నడపుచు వాని నమల * బోధాగ్ని వశం
బొలియించుచు నిర్ద్వంద్వత, నెలకొను నేకాంతజనులు * నిజముఁ గందు హరీ॥

తే॥ వలచుఁ గాష్ఠముల్ గూడిన * వడువు బహు, సంగమంబవి వాసిన * చాడ్పు తద్వి
యోగ వింత నూదిన వాని * యుమ్మలికము. పౌరయు నేరమ దానవ * వరతనూజ॥

వి వే క ము.

క॥ విను మదిరవృత్తిఁ జేసిన, పని కర్తకు నావహించుఁ * బశ్చాత్తాపం
బనఘా చిరభావితకు, ద్ధినిరూపణకృతము శుభముఁ * దేజముఁ దెచ్చున్॥ ౯

క॥ దోష మరసి కామంబును, రోషంబును లేక తగిన * రూపునఁ జేయం
బోవక మగు ధర్మమునకు, వైషమ్యవిహీన మైన * పథము కుమారా॥ ౧౦

క॥ జ్ఞానంబు నాశ్రయించిన, వానికి నాపదలఁ గీడు * వాటిల్లదు ప్ర
జ్ఞానరహితుండు గాడు, దీనతమెయిఁ గర్మపమితి * త్రిప్పులఁ జిక్కున్॥ ౧౧

క॥ ప్రాజ్ఞుఁడు రమించు నొక్కఁడ, ప్రాజ్ఞుఁడు పెక్కండ్రఁ బ్రీతిఁ * బరఁగఁగఁ జేయుం
బ్రాజ్ఞుఁడు బలవంతుండగుఁ, బ్రాజ్ఞుఁడు కలహమునఁ దొట్టు * పడక తొలంగున్॥

క॥ దమమును దపమున్ నహింసయు, శమమును దీర్థముల దాన * శౌచాతిశయం
బమలగుణ కలుగు నిత్తజ, లములం దోఁగిన శుచిత్వ * లాభము గలదే॥ ౧౩

క॥ దొరఁకొననివానిఁ గోరక, దొరఁకొసినందును మమత్వ * తుష్టహృదయతం
బొరయక విగతస్పృహులగు, పురుషులు శుమ లేల తీర్థ * ములు వారలకున్॥

ఆ॥ జ్ఞానపూర్వమైన * సన్న్యాసకలనంబు, పరమగతి యొసఁగును * భవ్యులార
ద్వంద్వరహితుఁ డగుచు * తని జరామృత్యువి, ప్రతణకరుడు పైనె * ధర్మమొందు॥

క॥ స్థలపథమునఁ బోతమ్ము, స్థలమార్గమునందు వాహనము వినియోగ్యం
బులఁగా విశ్వాస సాధన, కలనవిభాగజ్ఞులైనఁ * గనుము దురితముల్॥ ౧౨

వివిధాంశములు.

తే॥ కొంచెమైనను దగఁ బంచి * కుడువ మేలు, సకలరొమ దుఃఖమోర్చియు * ల్పంబు సుఖము
ననుభవించుట హితము శ * త్రువులైన, నిచ్చుటయ లెస్సయడిగిన * రొుదవృపాల॥

ఆ॥ ఆలుక వొదమువాని * కర్థ చింతునసుమీ, సాఁకురునను మన్మ * థార్తనరుని
నిద్ర వచ్చునెట్లు * నీవును దీనిని, దెలిసి గిరయుండి యేటి * కేఁప నన్న॥ ౧౩

తే॥ కల్లుఁ ద్రావుట గురుపత్నిఁ * గవయుటయును, విప్రుఁ జంపుట బ్రహ్మస్వ * విషయమైన
ముచ్చిలుటయును నివి గల * క్రూరజనులఁ, గ్రీతిఁ బొందుటయును మహా * పాతకములు

క॥ అనహంకారమున ప్రా, ర్థనమును విషయములఁ బెద్ద * దగులమియును మే
లనఘా పరు నిందించుట, దను వర్ణించుకొను టనుచి * తము లెఱ్ఱుడంకా॥

క॥ దండముఁ గాషాయంబును, ముండితయుఁ గమండలువును * మోక్షమొసఁగ జా
లవేని లింగములకు న, ఖండజ్ఞానపరిదత్వ * కలనము గలదే॥ ౧౪

చ॥ ధన మది యేల భోగమును * దానము లే దగు నేని శత్రుమ
ర్దన మొనరింపఁ జేని బల * దర్పము లేల సధర్మవృత్తికిన్
గొనకొనఁ జేని విద్య ముని * కుంజర యేల జితేంద్రియుండు గాఁ
డనఁ జను నేని యాత్మకథ * మారయు నాశ్రమ మేల చెప్పుమా॥ ౧౫

తే॥ కల్లుఁ ద్రావుట గురుతల్ప * గమున మధిక, పాతకములివి ప్రాణముల్ * వాయఁబెట్టి
చేయుప్రతికారములఁ గాని * చెడవు గోధ, రాద్యధిక దానములనైన * వరుగవంద్రు॥

క॥ గురుశుశ్రూషకులును స, త్యరతులు శమదమవినిర్మ * లాత్ములు దుర్భ
త్స్యరహితులును నిల్తురను, త్తర మగునచ్చోట గోత్ర * దానపరులతోన్॥ ౧౬

క॥ దేవగృహముకడ వీథిని, గోవాటమునందు రచ్చ * కొట్టము పొంతన్
భూవరసస్యములను వి, ష్ఠావిసృజన మొప్ప దంద్రు * చారిత్రవిదుల్॥ ౧౭

తే॥ అంగహీను దరిద్రు వి * ద్యావిహీను, రూపహీనుని దెగడుట * పాపమంద్రు
వేదదేవతానిందలు * వేతివార్థ, కముగఁ జోస్యంబు నడపుట * కల్మషములు॥ ౧౮

బ్రాహ్మణులు, వారిప్రభావము.

ఆ॥ వినుము విప్రవరులు * జడజడ నింపిరే, నియమము ధరణి దొల్లి * వీరు నేఁడు
బాలుదురు తపఃప్రశస్తులు దుర్వార, తేజు లెందు నధిక * ధీరమతులు॥ ౧

క॥ [illegible] యీయఁదగు, [illegible] శాస్త్ర వ్యాపకుఁడౌ
ధృతికి సహాయుఁడుఁ దగు, పరికింపఁగ బుద్ధిమంతుఁ * డగు బుధసేవన్॥

చ॥ జగముల నెల్లెడన్ దురిత * సంతమసంబు జయింపఁ గోరి పా
ల్పుగఁ బరమేష్ఠి నిల్పిన వి * లుంగుమహీసురు లట్టివారికిం
దగవు ఘటింప సజ్జనుల * దత్తమునై చనుజీవనంబు లెం
తేసుమతు లైన మార్తురె ప * దంపడి యాయువు శ్రీయు నొల్లరే॥ ౩

క॥ ఒకులకుఁ దా వెలవక తన, కొరులు వెలవ కుండునట్లు * లోన్పడుసమతం
దిర మైననడవడిం గల, పరిణతచిత్తుండు సూవె * బ్రాహ్మణుఁ డనఘా॥ ౪

ధనము.

క॥ ఎఱుకలు విఱిగినగరుడుని, తెఱఁగునఁ దేజంబు చెడిన * దినకరుగతి నం
దఱు బంధులు డగి విభవం, బఱ వెలవెలఁబాఱు మనికి * యది బ్రదుకగునే॥ ౧

క॥ సరిగా నెన్నరు రార్యులు, దరిద్రునిం బతితునిం గ్రూ * తప్రజ్ఞులకున్
దొరఁకొను ధర్మముఁ గామముఁ, బరమగతియు నర్థమునన * పౌరవముఖ్యా॥ ౨

క॥ కలిమియ చుట్టలఁ జేర్చుం, గలిమియ చెలులను ఘటించుఁ * గలిమియ శౌర్యో
జ్జ్వలుఁ డనిపించుం గలిమియ, పలువురు సద్బుద్ధి యనఁగఁ * బరఁగం జేయున్॥

క॥ ఏవానిబంధుమిత్రులు, జీవధనంబులును దప్పెఁ * జెందును గ్రూరుం
గా వాని నెన్నఁగాఁ దగుఁ, గేవలతనుకార్శ్యయుతుఁడు * గ్రూరుఁడె నరేంద్రా॥

క॥ తనభూమిఁ బరులభూమిని, ధనము లుపార్జింపవలయు * ధరణీశునకున్
ధనములు మూలము రాజ్యం, బునకును మూల మగు ధర్మ * మునకు నరేంద్రా॥

క॥ విను భండారము పెరుఁగని, జనపతికి బలంబు మిత్ర * సంపదయును గ
ల్గునె బలమిత్రవిహీనున, కొనరునె రాజ్యంబు విభవ * మున్నతి మగునే॥ ౬

క॥ తనకొలఁది నుపాయంబులు, నొనరిచి ధనవంతుఁ డగుట * భూపగుణము ని
ర్ధనుని నిజప్రజయును నై, కొనదు విరోధులను సరకు * గొనరు కుమారా॥ ౭

పరస్త్రీసంగమము

తే॥ ఆయురైశ్వర్యకీర్తుల * నపహరించు, పరసతీసంగమము ధర్మ * పథమునందుఁ
బరఁగువారలు పరిహరిం * పంగఁగవలయు, నదియుఁ దలఁప నెయ్యదిదుర్వి * వేకమగుట॥

క॥ పరదారగమన మెప్పుడు, పురుషుల కది యొల్లపాప * ములకంటెను ఘోర
త్వాకర మాయుస్సంక్షయ, కరంబు వర్జ్యంబు * గను మీ వరయన్॥ ౨

క॥ పరదారలయందును సుఖ, గురువృద్ధప్రాలబాల * కులకాంతలపై
నరవైద్యభృత్యబాంధవ, గరిమలగొని లాయింపునట్టి * ఘనుఁడు చెడున్॥ ౩

కీర్తి.

ఆ॥ కీర్తిలేనివానికిని జీవనంబు వి, దగ్ధకంబు నూవె * యనవినిమీఁద
నిత్య మయినధనము * నిర్మలకీర్తియ, యట్టికీర్తి వడయ * ట శ్రమంబె॥ ౧

క॥ ఇలఁ గీర్తి యెంతకాలము, గలిగి ప్రవర్తిల్లు నంత * కాలంబును ని
త్యులు గారె కీర్తిగలవు, ఖ్యులు గీర్తివిహీనుఁ డెందు * నుం బూజ్యుండే॥ ౨

క॥ దివి ముట్టి ధరణియంతట, నిండి మెఱయు చుండు నెవ్వ * నియశోరతు య
ట్టివిశిష్టచరిత్రుఁడు య కువరా పురుషుండు వాఁ బ్ర * కాశత నొందున్॥ ౩

ఆ॥ కీర్తి విడువఁ జాలఁ * గీర్తితో మెలఁగంగఁ, జావు వచ్చెనేని * జచ్చుఁ గాని
జగములోన నెల్ల * నడికంటెఁ జావు మే, లనఁగఁ బరఁగుమాట * యనఘుని వె॥ ౪

ఉ॥ కీర్తియ యిచ్చుఁ బుణ్యగతిఁ * గీర్తియ తల్లియుఁ బోలెఁ బ్రోచు స
త్కీర్తియ యాయువున్ సిరియుఁ * గీర్తివిహీనుఁడె మా శవంబు దు
ష్కీర్తికి నెల్లచేటులును * గీర్తిహరించు ననండె తొల్లి భ
ర్త్రాదిహరుండు వాఁ బరగు * నంబుజమాలి జగద్ధితంబుగన్॥ ౫

క॥ మృతుఁ డైననరుఁడు వెస భ స్మితుఁ డై చనుఁ గాక కీర్తి * చెలివిడఁగదు నే
మృతదేహంబునకు నలం, కృతిఁ జేసినయట్లు మృతుని * కీర్తియుఁ బిదపన్॥ ౬

కృతజ్ఞత.

క॥ కృత మెఱిఁగి కర్త మత్తమ, మతులసభల సంస్తుతించి * మఱవక తగ స
త్కృతి సేయుచు కృత మెఱిఁగడు, పతియె జగజ్జనుల నెల్లఁ * బరిపాలించున్॥

అధర్మము.

క॥ పెక్కండ్రు గూడి యిమ్మెయి, నొక్కనిఁ జంపుట యధర్మ * మోహో యనిన
ద్దిక్కులను బెద్దయెలుఁగున, నక్కజముగ భూతసంచ * యంబులు పలికెన్॥ ౧

ఆ॥ మహితశాస్త్రకలిత * మార్గంబు విడిచి వి, జేచ్చఁ బగఱ గెలువ * నెవ్వఁడేని
వాని నయ్యధర్మ * వర్తన కార్యము, యోధమునఁ దెలుచు * నింత నిజము॥ ౨

యుద్ధము.

క॥ రమణ బలం బెక్కువతఁ, సముచిత మను విగ్రహంబు * కమ్మిల కర్జా
[illegible] గర్త స్థానము సంధి యనంగ నింపు * మార్యులచేతన్॥ ౧

ఉ॥ రాజులు భక్తిఁ గొల్వఁగ ధ * రావలయంబు నఖండలంబు పర్వవి
ఖ్యాతికరంబుగాఁ గెలి యశ * రత్నలఁ బ్రోచుచు శత్రుకోటిక
న్వేజము దప్పఁ జేయుచు న * నింద్యపరాక్రమలీల నున్న నా
రాజయితారి యొక్కఁడిద * యుం గనురాజ్యసుఖంబు లేటికిన్॥ ౨

రా జు, రా జ ధ ర్మ ము లు.

తే॥ జనుల నిగ్రహానుగ్రహ * శక్తుఁ డైన, రాజశాసనమునఁ జేసి * రమణతోడ
నొలిఁ దమతమమర్యాద * లొక్కవాఁడుఁ, దప్ప నోడుదు రిమ్మహీ * తలమునందు॥

తే॥ ఉత్తమక్షత్రియుం డెల్ల * యొడల నడఁగి, వేఁడువాఁ డగుఁ దనభుజ * విక్రమమున
నన్యధనము లుపార్జించి * యర్థిజనుల, కిచ్చుఁ గీర్తి దిక్కుల నెల * యించుఁ గాక॥

క॥ జనులకు నెల్లను బూజ్యుఁడు, జననాయకుఁ డతనిమహిత * శాసనమున స
జ్జనులును మునులును సద్వృత్తిఁ, జనువారలు గాని కడవఁ * జనఁ గా దెపుడున్॥

క॥ పుత్రులు పౌత్రులు భ్రాతలు, మిత్రులు నను రాజు లాజ్ఞ * మిగిలినచోటన్
శత్రులగాఁ దమయులుకకుఁ, బాత్రము సేయుదురు నిజశు * భస్థితిపొంటన్॥ ౪౪

క॥ విసిక గలిగి రక్షించుచు, ననువున దయతోడ పాడి * నాయకు లెల్లన్
గొనుచుఁ దగ కేలి పాగ డొం, దినరాజున కుర్వి గామ * ధేనువు గాదే॥ ౪౫

ఆ॥ వెరవు లావుఁ గలుగు * నరనాథు లింతడే, శంబు గలదు తమకుఁ * జాలు నరదు
దండ్రి బిడ్డ యన్న * దమ్ముఁడు నాకత్తి, పోయి పోటు లాడి * పుడమిఁ గొండ్రు॥

క॥ ఇంటం దెవులునఁ జచ్చుట, కంటెను బాపంబు లొండు * గలవె నృపులకున్
బంటతనము పాలికల నిది, గంట నిధానంబు గంట * గాదె మనకున్॥ ౪౬

క॥ తపములు దానంబులుఁ జే, సి పడయులోకంబు లెల్లఁ * జేయులఁతులు భూ
మిపులకు సంగరవిద్యా, నిపుణతఁ దల కుడిగి పోర * సేర్పునఁ జాలున్॥ ౪౭

క॥ రాజాలికి నుచితం బగు, నాచారము గాద రణము * నం దరులఁ దెగం
జూచుచుఁ దియగనినపున, జేచి యమరలోకమునకు * నేగుట తరుణీ॥ ౪౯

ఉ॥ క్షత్రియకాంత పుత్రకునిఁ * గాంచుట వాఁ డతిలోకవీరుఁ డై
ధాత్రిఁ బ్రసిద్ధి కెక్కుటకుఁ * దా నది గాకయ వీరపత్ని నా
నీత్రయు నొందుసుం బ్రణుతి * కెక్కినవీవు తనూజశౌర్యమున్
శత్రువధోత్సవంబు విని * సంతస మందక యుందఁ బాడియే॥ ౫౦

క॥ తనవృద్ధియు మిత్రునివ, ర్ధనమును దత్ప్రభుసమృద్ధి * ప్రబలుటయును శ
త్రువిభవ విచ్ఛిత్తియుఁ జెడుటయు, ననుపద్వంశములనుదన్న * నతిశుభమొందున్॥ ౫౧

తే॥ ఎత్తినప్పుడు ధనికులు చో * రనికరములచేఁ, దెరువునందు నడుపుచుండి * తిరుగ వెలసిన
యట్టియెడ విద్రవోదయంబు * నవసరమున, క్షాత్రవుల బట్టి పైఁబడి * చంపవలయు॥

తే॥ ఎవ్వ రాత్మదేహములు స * మిద్ధమైన, యస్త్రవహ్ని వేఁచిరి వా * రమరులోక
మునకుఁ జనినిర్భరాదరం * బున విలసిరుఁ, దైన యమరేంద్రునకుఁ బూజ్యు * లగుదు రధిప॥

క॥ తఱచుగ శస్త్రాస్త్రంబులు, సెఱఁకలు దూఱినఁ జలించి * నిజధైర్యంబుల్
మఱవక తెగి చచ్చిరి కొం, దఱు సురలోకగతికిఁ బోవఁ * దగుదురు వారల్॥

క॥ సమరమున, సెత్తురింగున, సమసినను గీడు లెదువు * చన నుత్తమలో
కమునకఁ బోదురు జనములు, ప్రముదితులై యందురిది బుధులు కౌరవముఖ్యా॥ ౫౫

క॥ వినుము నృప సత్కీర్తి విరా, ట్టని యెంచు శత్రుబములఁ బొగడు * స్వర్గములు సె
ట్టన భూపాలకు నన ఘ, తలఁ పగ నర్పింపఁ గలుగఁ * దగు నెమ్మి యోగులకున్॥ ౫౬

క॥ నరరూపంబున బరగెడు, పరదేవత గాక నృపుఁడు * బాలుఁ డయిన ను
ప్వాయము సెఱ సేసి పొమ్మని, తిరిగినదుర్గతులఁ బొంద * దిక్కీ దధిపా॥ ౫౭

క॥ గరదుని గృహదాహకు మం, త్రరహస్యవిభేది పదవి * ధాయిఁ బరసతీ
హరు బంధుఘాతిఁ బరధన, హరణపరునిఁ జంపి పుణ్యుఁ * డగు నృపుఁ డనఘా॥

క॥ దండార్హులైనవారల, దండింపక యున్నఁ బాప్యై * ధాత్రీపతి తా
ఖండల సన్నిభుడైనఁ బ్రి, చండప్రగల్భపము వొందు * జగతీనాథా॥ ౫౯

క॥ పేదలకును సాధులకును, వేదములకుఁ దాపసులకు * వేదోళ సమ
స్తాదిత్యులకును దండము, కాదె బ్రదుకుఁ జేయు రాజు * గావింపఁగన్॥ ౬౦

ఆ॥ ఉచితదండవృత్తి * నుర్విఁ బ్రజాభిర, క్షణము సేసి చేఁత * గాక రాజ
వంశజునకు ధర్మ * మానుమార్గంబు, లైనశమదమాదు * లాత్మనిడుట॥ ౬౧

క॥ రక్ష ప్రజ గోరు నిజరా, గ త్వేమూర్ధముగ జనము * క్షస్థితి నడపక
దక్షుఁ డగురాజు నడపకు, పేక్షించినఁ బాప మొంద * దే కురుముఖ్యా॥ ౬౨

ఆ॥ న్యాయశాస్త్రవేది * యైయింగితాకార, చేష్టలెఱిఁగి జనుల * శిష్టదుష్ట
తావిశేష మరసి * దండనీతి యొనర్చు, పతికి సెల్లమేలు * పడయ వచ్చు॥ ౬౩

క॥ అరి యాఱవవా ల్గాకుచుం, గరుణగలిగి ప్రజలఁ దండ్రి * గతి ధర్మస్థా
చరణంబునఁ బాలించుట, పరమపదముఁ జేర్పు విధువు * [illegible]

క॥ దరమునఁ గ్రాదుప్ప గొని తనుఁ, బోరిగొన చేకెంచుచట్టి * పురుషుని దాం
తకహాస్యవేది నంబునను, [illegible] * వొందదు కర్మా॥ ౬౪

క॥ ధరణీసురుల క్షత్రము నప, వారింపఁగాఁ గని వహించు * వారేఁడు దురితముం
బోరయుఁ దొలఁగింపఁగయును నని, నరేంద్ర చెప్పుదురు ధర్మ * నానార్థవిదుల్॥

ఆ॥ ధర్మరతులు నర్థ * కర్మాణచతురులు, శౌర్యరహితులును శివ * లంఘితాజ్ఞ
లు ననీతినిపుణు * లును గులీనులు నగు, పరిజనములఁ బెనుపు * పతికి హితము॥

తే॥ పంతతోత్సాహవంతుఁ డై * శక్రుకోటి, వార్జవంబున నైన న * వార్జవమున
నైనఁ జెఱుపక వలయు న * త్యల్పుఁ డైనఁ, బగతుఁ డగ్నివిషంబుల * పగిది నొంచు॥

క॥ తను నృప రాజ్యావిషము, గొనఁ బలువుర చేతఁ బ్రాణ * గోష్ఠం బై యు
న్నను ధీరుఁ డేమఱమి నది దనకుం దక్కించుకొను బు * ధస్తుత్యముగన్॥ ౬౧

క॥ అపచారు నెప్పుడ్త సేయని, మనుజేశు నమాత్యజనులు * మది పరవశగాఁ
గొనరది భూప్రజకొప్పున, తనుకావునఁ బతికిఁ బ్రజలు * వెఱిమిట యొప్పన్॥

తే॥ స్నానపానశయనాసనాని * వాసములును, భోజ్యగంధమాల్యాంబర * భూషణములు
గుప్తి సేయును నరపతికి నె * క్కుడుగవలయు, ననుదినంబు నప్రజలను * మనుటగుణము

తే॥ లోకములు లోకధర్మంబు * లును నృపాల, రాజమూలముల్ రాజవి * రహితమైన
ప్రజలు జనులను నింకిన * మడువులోని, జలచరంబులు వడు పాటు * సంభవిల్లు॥

క॥ తరణికళాంశులకేజ, స్ఫురణము లేకున్నయట్లు * భూజనములు ని
ర్భరనిరతిఁ జెప్పుడుదురు, నరపాలక విహితపాల * నము లేకున్నన్॥ ౬౩

క॥ తనధన మిది యని యూఱడి, మనఁ బరిణయ మాదిరైన * మహితోత్సవముల్
గొనియాడ నెవ్వరికి వ, చ్చునె జనపాలుండు లేని * చో విర్భయతన్॥ ౬౪

తే॥ విభుఁడు లేకున్న జనములు * సభయహృదయు, లగు మహాహానివాదంబు * లవరఁ దల్ల
డిల్లుదురు రాజు లేమియు * నెల్లవారు, లేమి కల్మియు కల్మిని * శ్లేషహృదయ॥ ౬౫

క॥ యాగములును భోగములును, త్యాగములును బహువిధముల * ధర్మములు మహా
భాగా నరపతిరక్షా, యోగంబునఁ జెల్లుఁ బ్రజకు * నుల్లాసముగన్॥ ౬౬

తే॥ చారచక్షుఁ డై కవు నెల్ల * జగమునవ్వుడు. సూర్యచంద్రునకే ద్రుణ * కార్యకరులఁ
దమ మునరొప్పడజనుఁడు వా * జనుచతండు, దేవతాత్మకుఁ డగుటసం * దియమెయు ఘప.

ఆ॥ బలము కొసఁగ నైన * బలమును గలిగి లో * గుట్టు చేటు లేని * యట్టి నృపతి
కలన మత్సరంబు * వల దాశ్రయంబుచు, దంబుపొందుటరయఁ * దగు నృపాల॥

ఆ॥ ఐదువ విచ్చుతఱియుఁ * గురువర క్రమ్మించు నవసరంబు నెఱిఁగి * యాతనృపాల
నీవు ధీరవృత్తి * నిదురఁ బాటఁ గోనమ్ము, కమ్మకపిల యానఁగఁ * గ్రమ్మఁ జెలుపు॥

సీ॥ సంపదలు నాపదల నొక్కచందమగుట, విక్రమంబు లొందుటయు నుల్లసిల్లుటయుఁ
గాంచియెల్లప్పుడును హితశ* కారియైన, బలము నెక్కుడు ప్రోవుము* ధరణినాథ॥

క॥ పరుల గెలిచి నిర్భయముగ, ధరణిఁ బ్రజం గాచు పేరవు * ధర్మపథమునం
బరిపాలించిన వెలయుం, గురువర కృపమెంపు వీదల* తము ప్రజలయెడన్॥ ౧౧

క॥ భూరమణుఁడు గాలమునకుఁ, గారణ మె ట్లన్న ధర్మ * గతి పూర్ణత నొ
ప్పారంగ దండనీతిస, మారంభము నడపుఁ గృతయు * గాకృతి నధిపా॥ ౧౨

క॥ నిత్యవిధిసద్వివేకము, సత్యవ్రతశీల ధర్మ* సారజ్ఞ భవ
న్మత్యాకలితం బైనను, నిత్యంబును వృద్ధసేవ * నియతి సలుపుమీ॥ ౧౩

ఆ॥ వయముతోడ యప్పు*నముల భండారంబుఁ, బెరుగు యగ్రహార * జనులమీఁద
గాలి రైన నుడియఁ* గా నీక యరయుదే, యన్నము పుణ్యకీర్తు* లతిశయిల్ల॥ ౧౪

క॥ మిత్రనరపతుల శాత్రవ, ధాత్రీశుల నెమ్మిఁ బరుసఁ * దనమున వశతా
పాత్రములుగఁ జేయుదె నుం, డ్రిత యుదాసీననృపప *రీక్ష నడచునే॥ ౧౫

క॥ దేవతల నతిథులకుఁ బితృ, దేవతలకుఁ బూజనములఁ * దృప్తి యొనర్తే
యీవసుధఁ జతుర్వర్ణజ, నావలులు నిజోచిత క్రి*యలఁ దగి మనునే॥ ౧౬

తే॥ బాలురకును దుర్బలులకు * భామినులకు, వృద్ధులకును మనంబుల * వెఱపు లేని
యట్టి మెలఁకువ గలిగెదు*నట్లుగాఁగ. నడచు నేయాజ్ఞ పురమునఁ* బుడమియందు॥

క॥ వినుము తఱి వేచి రిపు మూఁ, పున మోవఁగవల యు సమయ* మ్ముంగనుఁగొని గ్ర
క్కునఁ గడవ శిలాస్థలి సై, చినచాడ్పున నేర్పు మెఱయఁ* జెఱుచుటయొప్పున్॥

క॥ పానము జూదము వేఁటయు, మానినియును భూపతులకు* మధురవినోద
స్థానము లగు నైనను దగ, నైనవిధము దక్కఁ దగుల * నాపద తెచ్చున్॥ ౧౯

క॥ విని వినవివాదపోలెం, గని కాననివాఁడపోలెఁ * గావలయు విధుం
డొనరింపఁ దలంచినపని, కను వగునంతకు నభేద్యుఁ * డై జనులయెడన్॥ ౨౦

సేనాధిపతి.

క॥ మొన దీర్చు నేరవు యంత్రము, లనేకము లొనర్చు నేర్పు * నాయుధముల వి
ద్యనువును బోటులకర్జం, బును సేనాపతికి నైజ * ములు గా వలయున్॥

రెండవభాగము ముగిసినది.

SHORT NOTES — (లఘుటిప్పణము.)

ఈశ్వర స్తోత్రము.

(13) భూతములన్ = జంతువులను, లోకవ్రాతము = లోకముల నన్నింటిని, జలమయముఁ జేసి = జలరూపముగా నొనర్చి, వశ్యఆత్మతన్ = ఆత్మను లోఁబఱచుకొన్నవాఁడగుటచేతను, నిద్రాతిశయంబునన్ = ఎక్కువనిద్రచేతను, మాయాత్మున్ = మాయాస్వరూపుని,

తా॥ ప్రళయకాలమున స్థావరజంగమరూపంబు లగు జీవులనుమ్రింగి, లోకమంతయు జలమయంబుఁగావించి యోగనిద్రను వహించి యాజలముమీఁదఁ దేలుచున్న భగవంతుఁడగు వెన్నుని ధ్యానించెదను.

(14) అంబుదంబులు = మేఘములు, కేశంబులందున్ = వెండ్రుకలయందును, పర్వతనుసంధులందును = దేహములోని కీళ్ళయందన్నింటను, ఉదర దేశములందున్ = కడుపునను, దేవదేవున్ = దేవతలకు దేవుని, తోయాత్మున్ = జలరూపుని.

తా॥ మేఘములే కేశములుగాను, నదులే శరీరమందలి కీళ్ళుగాను, సముద్రములే కడుపుగానుగల దేవదేవుఁడైన దేవకీపుత్రుఁడగు కృష్ణుని ధ్యానించెదను.

(15) వదనబాహు ఊరుపదములు = నోరు, బాహువులు, తొడలు, పాదములు, విప్రరాజ వైశ్య శూద్రులకును = (వరుసగా) బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రజాతుల వారికి, సంప్రభవదేశములుగన్ = పుట్టుచోట్లుగా, వెలుఁగుచుండు = ప్రకాశించు, అమ్మహామూర్తిన్ = ఆగొప్పరూపంబుగలవానిని, విభవస్ఫూర్తిన్ = ప్రభుత్వముచే వెలుఁగువానిని, వర్ణాత్మకుని = జాతిస్వరూపుని.

(16) మాసర్తు అయన అబ్దమయ ఉద్భాసితరూపుఁడై = నెల, ఋతువు, అయనము, సంవత్సరము అను కాలముల రూపముచేఁ బ్రకాశించురూపముగలవానిని, యోగిభోగ్యంబులున్ = యోగులచే ననుభవింపఁదగిన శక్తి గలవానిని, కాలాత్మున్ = కాలస్వరూపుని.

(17) మునిదివిజ ఆదిలోకములు = మునులు, దేవతలు, మొదలగుజనులు, అనంతుఁడు = అంతములేనివాఁడు, పెనుపుఁబొందెడు = వృద్ధినొందిన, శేషాత్మున్ = ఆదిశేషావతారుఁ డయిన, భక్తిప్రభవవిధాయిన్ = భక్తులకుఁగల్మినొసఁగు, విష్ణున్ వినుతింతున్॥ దేవతా మునిమనుజులచే ననంతుఁడని కొనియాడఁబడుచు, భూమికాధారుఁడై మోయుచున్న యాదిశేషావతారుఁ డయిన భక్తప్రియుఁడగు విష్ణువును ధ్యానించెదను.

(18) పండ్రెండుగురు ఆదిత్యులు, విశ్వాసు, మరుత్తులు, ఎనమండ్రుగురు వసువులు, ఏకాదశ రుద్రులు మొదలగు వేల్పులందఱు ఏవాని కవయవరూపులుగా చెప్పఁబడియున్నారో, అట్టి దేవాత్ముఁడైన వెన్నుని స్తుతించెదను.

(19) తానన్నింటియందు నుండి, అన్ని తనయందు నుండఁగా, అన్నింటినిఁ దన యాజ్ఞచే నడిపించుచునుండు యాదవ శ్రేష్ఠుఁడగు సర్వాత్మకుఁడైన కృష్ణుని ధ్యానించెదను.

ఈ క్రింది 10 పద్యములచే దశావతారముల ధ్యానించుచున్నాఁడు.

(20) మత్స్యావతారంబెత్తి పాతాళంబున దాఁపఁబడియున్న వేదముల నన్నింటినిఁ దెచ్చి బ్రహ్మకొసఁగి, దేవతలచేఁ బొగడ్తఁగాంచిన మత్స్యావతారుఁడగు విష్ణువును ధ్యానించెదను అని తా॥ (ఇందు మత్స్యావతారము వర్ణింపఁబడినది.)

(21) అమృతమథనమునన్ = అమృతమునకై సముద్రమును చిలికినపుడు, మంథనగము = కవ్వపుఁగొండను. లీలోద్ధరణకేళిన్ = వేడుకతో నెత్తెడివిలాసముతో, సుర సంఘమునకు = వేల్పులగుమికి, అమేయున్ = ఎంచరాని, కూర్మాత్మున్ = తాఁబేటిరూపుతో నున్నవానిని, అంబుజాక్షున్ = కమలములవంటి నేత్రములుగలవానిని.

(22) దంష్ట్ర = కోఱ, నగిరి కాంతారంబుగన్ = పర్వతములతోను అడవులతోను గూడ, క్రోడాత్మున్ = వరాహరూపుని, సమ్యగ్భక్తిన్ = చక్కనిభక్తితో.

తా॥ హిరణ్యాక్షుఁడు భూమిని చాపగాఁజుట్టి పాతాళంబున కెత్తికొనిపోవఁగా, వరాహరూపంబెత్తి తన ముట్టెతో నాభూమిఁ బైకెత్తి యథాప్రకారంబుగ నిల్పిన వరాహావతారుం డగు శౌరిని ధ్యానించెదను.

(23) నారసింహవపురుదారభావము = నరసింహ స్వరూపముయొక్క గొప్పతనము, ఖరనఖరములన్ = వాఁడిగోళ్ళతో, దీప్తమూర్తిన్ = తేజరిల్లు శరీరముతో, వఱలు = ప్రకాశించు, ఆత్మభవుని = తనంతటఁబుట్టినవానిని, (నరసింహావతారము వర్ణింపఁబడెను.)

(24) ఉద్దామబలున్ = సాటిలేనిబలముగలవానిని, త్రైలోక్యాక్రాంతిన్ = ముల్లోకములను గొల్చుటచేత, పేర్చిన = హెచ్చిన, అద్భుతధామున్ = ఆశ్చర్యకరమైన తేజస్సుగల, వామనాత్మున్ = వామనరూపముచే బలినియాచించి భూమిని మూఁడడుగులచేఁ గొల్చినట్టి విష్ణుమూర్తిని, (వామనావతారము వర్ణింపఁబడెను)

శైవము.

(17) దుష్కృతంబు = పాపకార్యము - (దుస్ - కృతంబు = చెడ్డపని), రహస్యంపుఁ గార్యము (రహస్యము * కార్యము - ంపుఆగమము = రహస్యంపు * కార్యము - ద్రుతాంతకార్యము = రహస్యంపుఁ గార్యము.)

(18) (మీను - బహువచ, మీలు, ఇట్లు పేలు, చేలు.) ఉదుంబరఫలమునన్ = అత్తిపండునందు, మశకము = దోమ, పరికృతిన్ = మాయయందు, ఇమ్ములన్ = సుఖముగా, వేర్పాటు = మాయకంటె వేఱని, అలవఱచిన = అభ్యాసము చేసిన, అవ్యయత్వము = నాశము లేకుండుటను = మోక్షమును.

(19) చేవ=దేహబలము, అలఘుమతీ = గొప్పబుద్ధిగలవాఁడా, అనుకాలము వరన్ = దైవానుగ్రహము కలిసి వచ్చినప్పుడు. కాలవిపర్యయకలనంబునన్ = దైవము విపరీతమైయుండునప్పుడు, బుధులకున్ = ఇదినిత్యము ఇది యనిత్యమను బుద్ధిగలవారికి. ఉబ్బునన్ = (సంపదవచ్చినప్పుడు) సంతసమును, కలఁకయందున్ = (కలిమిపోయినప్పుడు) విచారపడుటయు, (తత్త్వజ్ఞులు సర్వసములని తా.)

(20) సారపుసిరిచేటు = గొప్పసంపదకు నాశము, శ్రీరాక = కలిమివచ్చుట, దైవము కారుణ్యతన్ = భగవంతునిదయ, గాఢవివేకా = జ్ఞానము గలవాఁడా.

(21) ఎరవు = రెండు మూఁడుదినములు వాడుకొనుటకై యడిగితెచ్చుకొన్న యితరులసొమ్ము, సతతము = శాశ్వతము (తనదేహమే మానవున కెరవు దెచ్చుకొన్న సొమ్మువంటిదగుటచే, మనుష్యుఁడొరులకై చింతపడుట తగదు. దానివలనఁ జింతపడుటయే దక్కునని తాత్పర్యము.)

(22) చుట్టలు = బంధువులు (రూపాం-చుట్టములు, చుట్టాలు) మనికి = జీవించుట.

(23) కాలయుక్తిన్ = దైవసాహాయ్యముచేత, మావె = సుమీ, కర్త = అధికారి = చేయువాఁడు.

(24) పాకశాసన = ఇంద్రుఁడా, శత్రుత్వము = పగ, పాకమునకున్ = అనుభవమునకు, వృక్షఫలవిధమునన్ = చెట్టుపండువలె, రజ్జుపలుకులు = చెడ్డమాటలు.

(25) కాలము = దైవము, అప్రమాదవర్తనము = ఏమఱుపాటులేనినడవడి, (కలది) అధికప్రమాద సంగమత్తులు = ఎక్కువ యజాగ్రత్తతోడిమాడికచే మైమఱచినవారు, భంగపడరు = అవమానపడరు

(26) చిదురలు = భాగములు, అలవడన్ పొదివి = ఆక్రమించుకొని, వశ్యులకున్ = లోఁబడ్డవారిని.

(27) కల్లోలిని = ఏఱు, (గొప్పయలలుగలది అని వ్యు. అర్థము) గిరిన్ = కొండను, లోభ...ములన్ - లోభ = పేరాస, క్రోధ = కోపము, అశీలత్వ = చెడునడవడి, కామ = కోరిక, భయములన్ = వెఱపులందు, (ద్వంద్వసమా.)

(28) వెసన్ = శీఘ్రముగా, మూఢచిత్తత్వమునన్ = అజ్ఞానముగలుగుటచేత,

(29) భావఅభావంబులు = ఉండుటను లేకుండుటను, కర...కముంబోలెన్, కరతలము = అఱచేతియందు, శోభిత = ప్రకాశించు, ఆమలకముంబోలెన్ = ఉసిరికకాయవలె.

(30) కాలగతి = దైవముపోకను, అంతరంగమునకున్ = మనస్సునకు, ఆత్మమయత్వ ఆలంబనము = అంతయు బ్రహ్మమేయనుతలఁపుగలుగుట, తత్ అలీనుఁడు = ఆ బ్రహ్మమునందులయమునొందినవాఁడు. అక్షోభ్యుఁడు = కలఁతపెట్టనలవికానివాఁడు.

(31) ఆపత్పాత్రత = ఇడుమలకులోఁబడుట, సంపద = కలిమి, విధాతాజ్ఞన్ = భగవంతునియాజ్ఞచే, తఱిన్ = అదనువచ్చినప్పుడు (దేవునియనుగ్రహముగలిగినప్పుడు.)

(32) ఆత్మవికల్పనమునన్ = ఆదేవుని సంకల్పముచేత, ప్రాప్తమైనది = తనకు చేకూరినది, గీర్వాణముఖ్యు = వేల్పుల కేఁడా (గీ.కి. బాణోదయేసాంకే = వాక్కులే బాణములుగాఁ గలిగినవారు.)

కర్మము

(11) శాకాకులు = పండుటాకులు, డుల్లునట్లు = పడిపోవునట్లు. తారు = తమంతట నవియే, (తమరు-తాము-తారు రూపాంతరములు.)

(12) పురుషుఁడు = జీవాత్మ (పురుషుఁడు-శరీరమునందుండువాఁడు అని వ్యు) అవివేకుల = మంచి చెడ్డల నెఱుఁగనివారలే, భుజవీర్యనిధీ = బాహుబలమునకుఁ దావల మయినవాఁడా

(13) పురుషోత్తమతాస్ఫురణకున్ = పురుషోత్తముఁ డగుటయను ప్రసిద్ధికి, మెఱసేర = భేదము, మెఱకొనున్ = అనుకూలించును.

(4) కనకబహురత్నమయపీఠమునన్ = నానావిధమణులుపొదివిన బంగరుసింహాసనమునందు, మృగాక్షులు = జింకకన్నులవంటి కన్నులుగలవారు, ఆలవట్టంబులు ఇడఁగన్ = ఒకరినొకరు విసనకఱ్ఱలతో వీవఁగా, కంకపత్త్రపవనహతుఁడు = గ్రద్దఱెక్కల గాలిచేఁ గొట్టఁబడినవాఁడు

(15) పాటింపఁడు = లక్ష్యము సేయఁడు, విధి .. నుచితోక్తుల్ = గ్రహచారము పట్టినవానికి మంచిమాటలు రుచింపవని తా. (అర్థాంతరన్యాసాలంకారము.)

(16) అనఘుఁడు = తప్పులేనివాఁడు.

(17) తోఁపలు = కలువలు, సఫలసుమఘనభావము = పువ్వులు పండ్లు గలిగియుండుట, మదయుతములు = క్రొవ్వుతోఁ గూడినవి, కాలకౌశలముల్ = దైవముయొక్క ప్రపలు.

(18) చింతాకలుషము = దుఃఖమనెడి పాపమును, సంతోషామృతము = సంతోషమనెడి రసమును. ఆని = త్రాగి, సంశుద్ధుఁడు = పరిశుద్ధుఁడైనవాఁడు.

(19) వెడఁగులు = మూర్ఖులు, విపులభవఅంబుధిన్ = విస్తారమయిన సంసారమనెడి సముద్రమునందు, అంబుధి = (వ్యు) విస్తారజలముగలది.

తలిదండ్రులు, గురువు

(7) కలవాఁడు = భాగ్యవంతుఁడు, లేనివాఁడు = దరిద్రుఁడు, శ్రీఘనుఁడు = ఐశ్వర్యము గలవాఁడు, జననికలిమి = తల్లియుండుట

(8) దశగుణంబులు = పదిరెట్లు, శ్రుతులన్ = వేదములందు.

(10) కరచరణ ఆదిసంఘటితకాయము సంజనవంబు = చేతులు కాళ్ళు మొదలగు అంగములతోఁ గూడిన దేహమునకుఁ బుట్టుకయు, దుర్భరము = మోయరాని, నిజదేహచింతనెన్ = తనదేహముమీఁది విచారమునందు, భరము = పేరిమ.

సత్పురుషులు, సత్పురుషధర్మములు

(11) ప్రబుద్ధులు=గొప్పపండితులు, నిత్యజ్యోతిర్మయుఁడు = ఎడతెగని జ్యోతిస్స్వరూపముగాఁ గలవానిని, అవ్యయున్=నాశరహితుని, అద్వైతము=రెండవది యనునది లేనిది,

(12 పెల్లగు=హెచ్చిన, స్ఫూర్తి=వడచిన, భావి=నడవఁబోవు, భవ్యుఁడు=గొప్పవాఁడు, అనఘు=దోషరహితుఁడా

(13) ఉపకారపరత్వమునన్=ఒరులకు మేలొనరించుటయే ప్రధానకార్యముగా నుండుటచేత, వారనిఆలజడిన్=తీరని దేహకష్టమును, మా=సుమా, ఏడుగడయ= రక్షకుఁడు, వసుధకున్=భూమికి.

(14) జ్ఞాతులపోరితము=దాయాదులతోడి కలహము గోవాత్రితము సాహసము=ఆవులమంద నాక్రమించుకొనుట, విప్రవర్గము చనవున్= బ్రాహ్మణులతోడి పరిహాసమును, బాలలన్=స్త్రీలను, కాటింపమి=నొవ్వఁజేయకుండుటయు, ప్రీతిన్= సంతసముతో, చనన్=పోవునట్లు, ఇచ్చునతనిపై వు=దానముచేయు వాని కలిమి.

(15) ధరణి=భూమియందు, పరుసములు=నిష్ఠురపుమాటలు, దురితంబులు=పాపములు, తొలఁగుటవలనన్=విడుచుటవలన.

(16) ఒడఁబాటు=సమ్మతము, లోకనింద్యములకున్ = జనులదూషించుపనులను, (ద్వితీయార్థమందు షష్ఠి) మీఱిన=హెచ్చిన, ఉలుకక=కడుపుమంటపడక, పాసఁగి=చేరి, మనుట=జీవించుట,

(17) ఒకటి=ఒకటియయినదిబుద్ధి రెండు=మంచిచెడ్డఁయగు కార్యములు, విశ్చలయుక్తిన్=తిరమైన యోజనతో, మూఁడు=శత్రుమిత్రబంధువులు, నాల్గింటిన్= సామదానభేదదండములు, కడున్=మిక్కిలి వశ్యములుచేసి=లోఁబఱచి, ఏనిటిని=త్వక్ చర్మము) చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణము లనెడి యైదింద్రియములను, ఆఱింటిని=సంధిచేసికొనుట, యుద్ధముచేయుట, ముట్టడించుట, యుద్ధమునకుఁ దఱలుట, శత్రువులను శత్రువుల చెలికాండ్రనుండి విడఁదీయుట, కోటలలోఁ జేరుట అను ఆఱుగుణములను, ఏడు= జూదము, స్త్రీలయందు మోహము, వేఁటాడుట, మద్యపానము చేయుట, నిష్ఠురపుమాట లాడుట, ఉగ్రదండనము, ద్రవ్యమును వ్యర్థముగా వెలవుచేయుట యనునవి, వివేకధనుఁడు=జ్ఞానరూపధనము గలవాఁడు

(19) సన్మార్గవర్తులు=మంచిదారులందు నడచువారు, దుర్మతి=దురాత్ములకును. మధ్యస్థులు=సామాన్యులు, ఉగ్గడింతురు=చెప్పుదురు.

(20) వగవు=దుఃఖించుట, కూరరు=పొందరు.

దుర్జనుఁడు, వానిగుణములు.

(11) మదమలినమనస్కుఁడు=గర్వముచేఁ జెడిన మనస్సుగలవాఁడు, శుద్ధి=కొన, అవినయము=చెఱుపు, సమూలము=ఉన్న దానితోఁగూడ.

(12) నియతసుఖవృత్తిన్=ఎడతెగని వ్యసనముతోడ నుండుటచే, సమూలము=అడుగంట.

(13) ఎదలోన్=మనస్సునందు, ఎగ్గుల్=కీడులు, మొగిన్=పూనికతోఁ దుర్నీతులకున్ = చెడ్డవారికి, అనిమిత్త ఆగమంబులు=నిమిత్తములేని రాకగల.

(14) శౌచము=శుద్ధి, నాస్తిక్యము=దేవుఁడు లేఁడనుటయు, నిషిద్ధసేవనంబు = వలదని చెప్పినదానినిఁ జేకొనుటయు, దుష్టకష్టజనశ్రేణి పాలియున్ ఉభయలోకములకున్ కాక=నీచులగు దుర్జనుల సమూహము ఇహపరములకు రెంటికిఁ గాక చెడిపోవును.

(16) అలవడన్=పరిచయము గలుగునట్లు, తేఁకువ=భయము, (మరియాద - ప్రమర్యాద,) పురుషార్థమునకున్=కార్యమునకు.

(17) మృదుభాషణములన్=తిన్నని మాటలచేత, ప్రసన్నతామహిమన్=ఎక్కువ తేటదనమును, ఎల్లిదముగన్=అలక్ష్యముగా, దురభిమానము పేర్మిన్=ఎక్కువ చెడ్డ యహంకారముచేత.

(18) స్వర్గపదభ్రష్టుఁడయి=స్వర్గమునుండి జాఱినవాఁడయి, దౌర్గత్యము = నరకము (దుర్గతియని భావము) అనర్గళసద్గతి=అడ్డులేని యుత్తమలోకము, అరుదే=ఆశ్చర్యమా.

(19) కాలంబు=ఏండ్లు, చదురులు=నేర్పుగలవారు, వెడఁగుల=మూఢుల, పాడి=ధర్మము.

(20) పథమునన్=దారియందు, ఉన్మదవృత్తిన్ = అహంకారపునడతతో.

(21) ఆత్మీయము = తనది. పరికింపఁగన్ = యోజింపఁగా, అలుకతోన్ కోపముతో.

స్త్రీ ధర్మములు.

(13) వేగజాముగలుగన్=అరుణోదయమునకు జాముపొద్దుండినప్పుడు రాజ్యభార కార్యయుక్తిన్=రాజ్యపరిపాలనమునకు సంబంధించినపనుల నాలోచించుటయందు, అబ్జనయన=కమలంబులంబోలు కన్నులుగలది, (అప్ - జ = నీటియందుఁబుట్టినది)

(14) కడవంగన్= మీఱినతర్వాత=మించిన, భామ = స్త్రీ, భాసుర=వెలిఁగెడి, భూషణ=సొమ్ములు, అంబరఆవృత=వస్త్రములు వీనితోఁగూడిన, ధనధాన్యగౌరవము = ధనమును, ధాన్యమును, పేరిమిని, విశ్రుతసంతతియున్ = సుగుణములచే ప్రసిద్ధికెక్కిన బిడ్డలును, సద్గతియున్=పుణ్యలోకమును, ఒండెమియున్ = వేఱొకవిధము—

(15) అబల=ఆఁడుది, (బలములేనిది, నఞ్ బహు.)

(16) అకప్రతిమధర్మశక్తిన్=నిజమయినపేముతో, విశేషశంతతస్థిరమతిన్=ఎల్లప్పుడు మిక్కిలి దృఢమైనబుద్ధితో. తదీయహితకవృత్తుల=అధర్తుల కతుర్విద్యలైనవారియందుఁ జేరియుఁగలవారు, భవబ్బాహ్యప్రజ్ఞనములు = నీవు మేలాడగూడ్పు చేసికొండురి, శ్లాఘనము=దగ్గఱఁజేర్పుటము.

(17) కులవతులఁ=మంచివంశమునఁ బుట్టినవారు. నిర్మలమతులు = చక్కనిబుద్ధి గలవారు, మగువలతోడన్=స్త్రీలతో, దుర్విలసితవనితాభియుక్తిన్=చెడునడతలుగలస్త్రీలతోఁ జెలిమిసేయనిర్పుటకు, తరుణీ = ఓజవరాలా

(18) మూఢజన ఆదిభావముల్=మూఁగతనము, తిమ్మిరి, మొదలగు గుణములు, మొగిన్=పూనికతో.

(19) కపటకర్మములఁ=మోసపుఁబనులు, తత్ భావము=అతనితలంపు, వశవర్తిని= చెప్పినట్లు వినునది.

(20) అపతిజన ఏకమిత్రత=చెడిపెతో ముఖ్యముగాఁ జెలిమి నొనరించుట. ఎల యుట=ప్రవేశించుట, పెంచన్=ఎక్కువగా, నగుట=నవ్వుట, నాకున్ కానిపేరిది = నాకు వానిపేరు త్రిః పరిపడదని యర్థము

(21) భర్తృచరణ పంకజఆసక్తము=పెనిమిటియొక్క కమలంబులంబోలు పాద ములందుఁ జేరినది అలరు = సంతోషించు, భర్తృసంశ్రయము= పెనిమిటిమీఁదిప్రేమ

(22) ప్రసాదంబువలన్=అనుగ్రహమువలన, మత్పతిభక్తియునను=నా పెనిమిటి యందలి ప్రేమవలనను.

(23) కార్శ్యము=మదిమి, అంగనలకున్=స్త్రీలకు.

(24) నాతి=స్త్రీ, అతతధర్మార్థసుఖఖ్యాతులు=విస్తారమయిన ధర్మ, అర్థ, కామ ములును, కీర్తియు.

ధర్మము

(11) కర్జములు=కార్యములు=చేయఁదగినవి, ప్రమదన్=సంతోషముతో, పరిణ తిన్=ముగింపును.

(12) నీతిపథంబునన్=న్యాయమార్గముచేత, ఉత్తమభంగి = మేలయినమార్గము, కార్యసంజాతములు=పరాక్రమమువలనఁ గలిగినవి అస్ఖలితములు= తప్పకవలైన, భారవ హజీవనముల్=కూలివాండ్రుబ్రతుకులు, కనిష్ఠముల్=నీచములు, ధరణీవర=భూపతీ,

(13) ఓజ=విధము, ఉత్తమసత్త్వులు = మేటిబలిమిగలవారు, నిషిద్ధము = అయుక్తము, నిస్తేజపుఁగూటికిన్ = మానములేని పొట్టకూటికై.

(15) శక్తికిఁదగిన వేషము, [illegible]స్తుతి చేయకుంట, ఆపదవచ్చినను ఇతరులను దూషింపకుండుట, ఎంతసాగకున్నను న్యాయమార్గముఁ దప్పకుండుట, దానముచేసి విచా రపడకుండుట, యుచితముంచిపేరు తెచ్చును అని తా,

(16) సమరము=యుద్ధము, అపావృత స్వర్గద్వారము = తెఱవఁబడిన స్వర్గపట్టణపు వాఁకిలి. (కయ్యము - ప్ర. కలహము = యుద్ధము)

(17) కలఁక ఉడిపి=విచారముమాని, నిర్మలధర్మోదాత్తము= లోపములేని మంచిపనులచే గొప్పది, ఎవ్వలనన్=ఏవైపున

(19) ధర్మఅర్థకామములను మూఁడు పురుషార్థములలో నర్థసంపాదనము, కామానుభవములందు మాత్రము మనసుచొప్పించి, ధర్మమును మఱవఁగూడదు. ఏయేసమయములం దేయేపురుషార్థములను గమనింపవలెనో అదియెఱిఁగి యాయాసమయములందు దానిదానిని గమనింపవలయునని తా.

(20) పేర్మి= గౌరవము, నింద=దూఱు, గ్రాన్ = రాఁగా, అభేద్యోత్సాహ = తొలఁగింపరాని యుత్సాహము గలవాఁడా.

శాంతము, ఓర్పు.

(14) కందంగన్=విచారపడఁగా, భవ్యవిధము=మంచియేర్పాటు.

(15) అమర్షము=ఓర్వలేనితనము, సమదభావము = అహంకారము, ఉత్కర్ష అపకర్ష చింతలు=ఎచ్చుతక్కువలంగూర్చిన విచారములు, ఆర్షసమాచారమునన్ =ఋషుల నడతలయందు, నిరస్తగుణంబులు=ఉపయోగంబులేనివి (అనఁగా ఋషులు వానిని లెక్కపెట్టరు అని భావము.)

(17) జాడ్యము=మోటుతనము, ఆలస్యము=సోమరితనము, దోషాలోచనయున్ = నిందమోపుటయు

(18) సుయజమానత్వ ఆపాదనుఁడు ఐనను=గొప్పయాగములొనర్చిన సోమయాజియను పేరుగలవాఁడయినను, బ్రాహ్మణతాదశ=బ్రాహ్మణత్వము.

(19) పరవి=వ్యాపించి, ఖరము=పదును,

(20) మహిత...నులై - మహిత=గొప్ప, వ్రత = నియమములచేత, సంజనిత = పుట్టిన, పరిజ్ఞాన=తెలివిచేత, నిరంజనులై=ఆశను విడిచినవారయి.

భూతదయ - **KINDNESS.**

(11) ప్రాణివధ అభిరతి = ప్రాణులఁ జంపుటయం దాశను.

(12) ఇజ్యా=యాగములు, నిష్ఠ=ధ్యానము.

(13) సెలవు=తావు

(19) వాఙ్మనసమయంబు= వాక్కుమనస్సురూపమయిన, అవ్యయ=నాశములేని

సత్య

(6) మున్నీటికన్ = సముద్రమును, (సత్యమునకంటె మించిన యుత్తమగుణమొకటొక్కటి లేదని తా.)

(7) శ్రుతిపఠనమునకున్ = వేదము చదువుటకు, అర్థపరిబోధమునకున్ = అర్థముఁ దెలిసికొనుటకు.

(8) వాజిమేధముల్ = అశ్వమేధయాగములు, తులన్ = త్రాసునందు, సత్యమున్న తట్టే బరువుగా నుండునని తా.

(9) వితతమహిమము = ఎక్కువమహిమ గలది.

(10) కామక్రోధసమావేశము = కోరికలు, కోపమునను వానియొక్క కూడిక॥ అనవరతంబున్ = ఎల్లప్పుడును, దృఢభావాకలనమునన్ = నిశ్చలమైన తలంపుఁజేసికొనుట చేత, యోగపరిపక్వ ఆత్ములు = తపస్సునం దుండుటచే స్వభావముగాఁ గలవారు

చెలిమి - (**Friendship**.)

(6) సంగత్యనుగతములు = సంబంధమువలన వచ్చునవి.

(7) ఆముష్మికములు = పరలోక సుఖములు, ప్రాజ్ఞుల్ = పండితులు.

(8) సుగుణఆయస్కుఁడు = మంచిగుణములకు లోఁబడినవాఁడు, ఎలర్పు తెలుఁగునన్ = సంతోషము గలుగునట్లు, పొత్తునన్ = స్నేహముతో.

దానము (**Gift**)

11. పుసుకన్ = తలపుట్టియందు, ఉక్కతిత్తి = ఉక్కతోలుతోఁ జేసిన సంచియందు.

12. షండునకున్ = నపుంసకునకు.

13. మత్సరశీలుఁడు = కోపముచే మ్రింగఁబడినవాఁడు, ఆతిథ్యము = అతిథులకుఁ బూజ.

(18) తెవులులు = రోగములు, దుర్గతుల్ = ఇడుములు, తైర్థికకోటికిన్ = యాచకులగుంపును, బాంధవ...దాహము = దిక్కులేక పడియున్న పీనుఁగును గాల్చివేయుట.

ఐకమత్యము

(5) కలనికిన్ = యుద్ధమునకు, ఎల్లిదము = చులకఁదనము, చెడిపోదురు = నశింతురు

(7) ఈసు = విరోధము, పోలదో = తగదా

శీలము,

(6)- ఉదిలఁగొనక = దుఃఖము నొందక.

(7) బిగువు = గర్వము, నగములు = చెట్లు (వృక్ష వడుపనివి) వేతసచయంబు = నీరుప్రబ్బలితీఁగలగుంపు, ఎసగొనున్ = తలయెత్తును. పురాస్థితిని = ముందటి తీరునందే.

ఆశ

(7) నిర్భర నరకకృశానుశిఖలన్ = సందులేని నరకమనెడి యగ్నియొక్క జ్వాలలందు, మీఁదన్ = మృతినొందిన తర్వాత.

(9) పరిత్యాగశీలునకున్ = అన్నిటిని విడిచిన స్వభావముగలవానికి.

(10) చదుర = నేర్పు (ప్రౌ చాతుర్యము) ఆతురులై = ఆశగలవారై, ఒప్పరి తృష్ణన్ = పొందఁదగని ఆశను.

(11) దప్పరంపుఁజోటు అయిన చతిన్ = అపాయకరమైనచోటగు కొంప పేటునందు, (దప్పరము + చోటు = దప్పరంపుఁజోటు.)

కామము. మోహము.

(9) తీఁగయున్ = ఉత్సాహమును, దుర్బుద్ధి = చెడుబుద్ధి, వ్రగ్గి = నొచ్చి, దోషోద్ధతిన్ = వాత, పిత్త, కఫంబుల బలిమిచేత, రుజలు = రోగములు, ఆ భవమున్ = ఆజన్మమును.

(10) మాంసశోణిత అస్థిమయశరీరంబులన్ = మాంసము, రక్తము, ఎముకలు వీనిచే నిండినదేహములను, కృపణజనులు = నీచులు, నిక్కంబు = నిజము.

(11) సత్వంబు = బలము, తురగచయము = గుఱ్ఱములగుంపు, జనపపఙ్క్తులు = గోఁగువారతోఁ జేసినపఙ్క్తులు.

(12) అనుచరతన్ = వెంబడించి, సంసృతిపరుఁడు = సంసారము ప్రధానముగాఁ గలవాఁడు, అవశభావవ్యాప్తిన్ = స్వాధీనము గానట్టి, తలఁపులు వ్యాపించుటచేతన్ = కోరికలు తమంతటఁ బుట్టుటచేత.

(13) విమలవివేక ఔషధమునన్ = నిర్మలమైన జ్ఞానమనెడి మందుచేతను, (వివేక + ఔషధము = వివేకౌషధము వృద్ధిసంధి)

(14) బంధనము = ఉరి, అభ్రపటలము = మేఘములసమూహము, అమృతకిరణపూర్ణమండలమున్ పోలెన్ = చల్లనికిరణములుగల పున్నమచంద్రునింబోలె.

(15) అశ్మశానగమనులు = శ్మశానమువఱకు వెంబడించివచ్చువారు, జ్ఞాతిజనము = దాయాదులు, మమత = మోహమును, (తనవారనుటను) అజ్ఞుఁడు = మూఢుఁడు.

(16) పుత్రదారబంధుమిత్రసక్తుఁడు = బిడ్డలు భార్య చుట్టములు చెలికాండ్రు వీరియం దాసక్తిగలవాఁడు, రొంపిన్ = బురదయందు, వాగురాజాలకంపతితమృగఝషములభంగిన్ = వలయందుఁ జిక్కిన మృగమత్స్యములవలె.

కోపము

(8) పెంపఱన్ = నాశముగలుగునట్లు

(12) వెత్తంబులు = జూదములు, తడవుమా = విచారింపుమా,

(13) అపగతములు = నశించునవి, అంతకుఁడు = యముఁడు.

(14) విద్యాపరిణతిన్ = ఎక్కువవిద్యచే, అసభ్యుఁడు = విఘుఁగుగొనువాఁడు, తెవులు = రోగము, వేదనన్ = బాధను

వగతునితోడి చెలిమి.

(6) తన్ను నమ్మనివానిని నమ్మకయుండుట, యోగ్యులైనను హెచ్చుగా నమ్మక తన్ను ఇతరులు నమ్మునట్లుండి, తానుమాత్రి మొరుల నమ్మకుండవలయునని తా.

(7) ఒకరిభూమి నొకఁడాక్రమించుకొనినను, దాయాదులుగను, ఒకనిమాటకు బదులుమాటచెప్పుచు వాదులాడినను, స్త్రీలమూలమునను, ఒకరికొల్లప్పుడు కీడుచేసినను ఈయైదుకారణములచేతను విరోధము వచ్చునని తా.

(9) తల్లిదండ్రులైనను, తోఁబుట్టువులైనను, బిడ్డలైనను, విరోధులను నమ్మరాదు అని తా.

(10) సముద్రమున బడబాగ్నియున్నట్లు పైకిచల్లనివారుగఁగనిపించు శత్రువుల మనసునఁ బగ యడఁగియుండును, గుబ్బతిలున్=మండుచుండును.

పరాక్రమము లేక ధైర్యము

(8) దృఢనిశ్చయతన్—స్థిరమగున యేర్పాటుచేసికొని యుండుటచేత.

(9) అస్త్రపరిపూతమగు=బాణముల తాఁకుడుచేఁ బరిశుద్ధమగునటుల, దృప్యత్ వైరితతిన్=గర్వితులైన శత్రువులగుంపును, ఉర్వీరమణకోటికిన్=రాజులసమూహమునకు.

(10) చాన్=చచ్చుటకు, (చచ్చుధాతువుతుమున్నాద్యర్థకము.)

పౌరుషము

(8) విత్తనములేకయె చెట్టు మొలవనట్లు దైవసహాయములేక ఫలముగలుగదు.

(10) అనలంబు=నిప్పు, పవనుచేన్=గాలిచేతను, వర్ధనమున్=వృద్ధిని.

(11) తాలుపు ఆఱినన్=స్వరూపనాశమునొందినయెడల, దీవియు=దివ్వె=దీపము.

(13) ఎసక మెసఁగ సేవి=మిక్కిలి సేవి, సాకమతిన్=దక్కనితలంపుతో.

(14) ఆరంభరహితున్=ప్రయత్నముసేయనివానిని, అకృత ఆరంభులన్=ప్రయత్నము సేయనివారిని. ఓర్చున్=గెల్చును.

(15) చెట్టుమొదటనున్న పుట్ట యాచెట్టును చెఱచునట్లు, అల్పుఁడగువాఁడును ప్రయత్నముచేఁ బగతులను సాధించునని తా.

(16) మోసగాండ్రను మోసముచేతనే జయింపవలయును అని తా.

వైరాగ్యము

(16) విన్ననువునన్=నేర్పుతో, నైష్ఠికతన్= నిష్ఠగలవాఁడగుటను, పాము... జమున్=పాము తనకుబుసము వదలునట్లు నీవునుపాపముల నన్నిటిని బాయుదువుఅనితా.

(17) వనితా=ఓసుందరీ, బోట్టము=మంటిపెళ్ళ.

(18) తృష్ణాపరులకున్=ఆశయే ప్రధానముగాఁగలవారికి, వితృష్ణులు= ఆశలేనివారు, నిర్లేపులు=సంబంధము లేనివారు.

(20) విశ్లేష నిశ్చలాజరామరపదవిన్ = సంసారపాశము లేనిది గనుక నే శాశ్వతము ను ముదిమియు మరలిరానంబును లేని మార్గమునందు.

(22) అచ్యుపఱచుచున్ = క గించును, కుదియించిన్ = ఇంద్రియములను మరలించినయెడల, సతీమాళిమణీ = పతివ్రతలలో నుత్తమురాలా.

(23) సర్వసంకల్పవర్జనశాలి = అన్నికోరికలను విడుమట యే స్వభావముగఁగలవాఁడు, అనింధన అనలమునట్లు = కట్టెలులేని నిప్పువలె, సకృతి వర్జితయైన నిర్వృతి = మారుపాటులేని సౌఖ్యమును.

(25) అర్థక్రియాసకారదభంగుల్ = ధనసంపాదనవిషయమున నేర్పు గలరీతులు, పొనుపఱన్ = ఉడుగునట్లు, ఉరవు = ఉపాయము

(30) ఉమ్మలికము = దుఃఖము, వఱదన్, ప్రవాహమునందు.

విసేకము

9 అచిరవృత్తిన్ = తొందరపడి, పశ్చాత్తాపము = వెనుకచింతించుట, అనఘా = దోషరహితుఁడా, చిరభావితశుద్ధి నిరూపణకృతము = నిదానించి యాలోచింపఁబడిన పొరపాటులేని యేర్పాటుచేఁ జేయఁబడినపని

(10) వైషమ్యవిహీనము = ఎచ్చుతక్కువలులేని.

(13) శమదమాదిసంపద గలవానికిఁ బరిశుద్ధి గలదుగాని, పట్టినీళ్ళలోఁ బలుమాఱు మునుఁగుటచేఁ బారిశుద్ధ్యము గలుగనేరదని తా.

(14) మమత్వతుష్టహృదయతన్ = తాను, తన దనుటచే సంతసముతోఁగూడిన మనస్సుగలవాఁడుగా నుండుటను, విగతస్పృహులు = ఆశలేనివారు.

(15) బ్రహ్మజ్ఞానము గలిగినతర్వాతఁ బూనుసన్న్యాసము మోక్షప్రాప్తికిఁ గారణము బగును గావున శీతోష్ణాదిజంటలకు లోఁబడనివానికి చావు ముదిమిలేని శాశ్వతపుణ్యము గలుగునని తా.

(16) స్థలపథము = మిట్టమార్గము, పోతమ్ముగన్ = ఓడను సాధనకలన విభాగజ్ఞుఁడు = సాధనముల నేర్పఱచుటందలి వేఱుపాటు నెఱిఁగినవాఁడు.

వివిధాంశములు

(15) ముండితయున్ = జుట్టులేకయుండుటయు, అఖండజ్ఞాన ప్రదర్శకలనము = తఱుఁగని జ్ఞానమునొసంగుట.

(17) గోధరఆది = గోదానము, భూదానము మొదలుగాఁగల, అధికదానములన్ = గొప్పదానములచే.

(18) దుర్భృత్యరహితులు = తినఁగూడనివస్తువులఁ దిననివారు,

19) గోవాటమునందన్ = ఆవులకొట్టమునందు, విష్ఠావిసర్జనము = మలమూత్రములను విడుచుట.

(20) వేతనార్థకముగన్ = జీతముకొఱకు, జ్యౌతిష్యము = జ్యోతిషము.

బ్రాహ్మణులు, వారిప్రభావము

(1) నీఱు = బూది, కినిసిరేని = కోపపడిరేని, తపఃప్రశస్తులు = తపస్సుచే ప్రసిద్ధి కెక్కినవారు, దుర్వారతేజులు = అడ్డగింపరాని తపోమహిమ గలవారు.

(2) శ్రుతమువలనన్ = వేదాధ్యయనమువలన, శ్రోత్రియుఁడు = వేదోక్తకర్మములనుజేయ నధికారి

(3) దుఃఖసంతమసము = పాపమనెడి కటికిచీఁకటి, మార్తురు = అపహరింతురు, ఆయువు...నొల్లరే = బ్రాహ్మణునిద్రవ్య మపహరించినవాని కాయుస్సుక్షీణించును; సంపదతగ్గిపోవునని తా.

(4) పరిణతచిత్తుఁడు = జ్ఞానముచేఁ బరిపక్వమైన మనస్సుఁగలవాడు

పరస్త్రీసంగమము

(3) సఖి...సతులు = స్నేహితులు, గురువులు, పెద్దలు, రాజులు, కులబంధువులు, బ్రాహ్మణులు, వైద్యులు, పనివారు, పండితులు, పట్టణవాసులు వీరియొక్కభార్యలు.

కీర్తి

(3) దివి = ఆకాశము, యశోరమ = కీర్తియను నతివ.

(4) నతి = నింద, అనఘు = పాపరహితుఁడా.

(5) జగద్ధితముగన్ = లోకమునకు మేలుగలుగునట్లుగా.

అధర్మము

(1) ఎలుఁగు = గొంతు, అక్కజముగన్ = ఆశ్చర్యకరముగా.

(2) మహిత = అందఱికిసమ్మతమైన, శాస్త్ర = ధర్మశాస్త్రములందు, కలిత = చెప్పఁబడిన, పగఱన్ = శత్రువులను, అడఁచన్ = పూనునో.

యుద్ధము

(1) విగ్రహము = యుద్ధము, (నా.వా. దేహము) కర్తవ్యము = చేసికొనఁదగినది.

(2) దర్పవిభ్రాజితశక్తిన్ = గర్వముచే వెలుఁగుశక్తితో, అనురక్తులన్ = స్నేహితులను, అనింద్యపరాక్రమలీలన్ = కొలువలేనిమగటిమితో, ఆజి = యుద్ధము.

రాజు, రాజధర్మములు

(41) రమణతోడన్ = ప్రేమతో, ఓలిన్ = న్యాయముతో

(44) నిజశుభస్థితిపొందికన్ = తమ మేలుకై.

(45) పాడిన్ = ధర్మమును, ఆయతులు = గౌరవములు, ఉర్వి = భూమి.

(48) తలఁకుడిగి = భయమువిడిచి, సంగరవిద్యానిపుణతన్ = ధనుర్విద్యయందలి నేర్పులో.

(49) గాదిలికిన్ = రాజపుత్త్రునికి, ఏచి = రేఁగి, అమరలోకమునవలెన్ = స్వర్గమునవలె.

(50) ఈత్రియిన్ = ఈమూఁడులోకములందు. శత్రువధ ఉత్సవంబు = పగతునిఁ జంపుటయను సంతోషమును. కుందన్ = విచారపడుట.

(5) రాజు, తాను, తనమిత్త్రుఁడు, తనమిత్త్రుని మిత్త్రుఁడు స్వవిషయమున మంచి స్థితిలోనుండునట్లు కోరవలెను. శత్రువు, వానిమిత్త్రుఁడు, వానిమిత్త్రుని మిత్త్రుఁడు చెడిపోవునట్లు కోరవలెను అప్పుడు రాజు మేలు పొందును.

(56) ఆగమములు = వేదములు మొదలగు ప్రమాణగ్రంథములు, నెట్టనన్ = తప్పక.

(57) రాజు నరదేవతవంటివాఁడు గనుక అతఁడు బాలుఁడైనను లక్ష్యముంచి పూజింపవలెను లేక అలక్ష్యము చేసినచోఁ గీడు తప్పకవచ్చును.

(58) గరదునిన్ = విషము పెట్టి చంపినవాని, గృహదాహకున్ = ఇల్లు కాల్చినవాని, మంత్రరహస్యవిభేదిన్ = ఆలోచనను వెలిపుచ్చువాని, వధవిధాయిన్ = హత్యచేసినవాని.

(59) అఖండల సన్నిభుఁడు = ఇంద్రునితోఁ దుల్యుఁడు.

(64) అరి = కప్పము, మధ్యస్థాచరణమునన్ = పక్షపాతములేక.

(65) దురమునన్ = పోరునందు, కైదువు = ఆయుధము, పొరిగొనన్ = చంపుటను

(68) ఆర్జవమునన్ = మోసములేక, అనార్జవము = వంచన

(69) ప్రాణగ్రద్ధము = ప్రాణములఁ దీయునది (ఇది యనింద్యగాత్ర్యము,)

(73) తరణి శశాంకుల తేజఃస్ఫురణము = ఎండయు వెన్నెలయుఁ గాయుట.

(74) పరిణయము = పెండ్లి.

(78) లోగుట్టు చేటు = ఆలోచన వెల్లడియగుట, మత్సరంబు = వైరము, నృపతివలనన్ = రాజువలన.

(85) ఉదాసీననృపపరీక్ష = శత్రువును మిత్త్రుఁడును గాక మధ్యస్థుఁడుగానుండు రాజు నెక్కువగా విచారించుట.

సేనాధిపతి

(1) మొన = సేన, విన్ననువు = నేర్పు, (ప్రి. విజ్ఞానము.) పోటులాఙ్గంబు = యుద్ధముచేయు నేర్పు.

రెండవభాగము మూలము ముగిసినది,

భారతనీతులు, జాతీయములు, ఉపమలు,

మఱియు

మం చి మం చి మా ట లు

(మొదటిభాగముయొక్క శేషము)

ఎ

ఎట్టులైనఁగుమ్మంగాని భగ్నప్రతిజ్ఞుండనగుట కోర్వను.

ఎండిన యడవిఁ దరికొని మండెడు కార్చిచ్చుమాడ్కి.

ఎవ్వాలను ధర్మంబుగలుగు నవ్వాలనికి జయంబుగలుగుట దప్పదు.

ఎల్లచుట్టంబులు కేడుగడయును మాఱునీవ

ఎగ్గులేదు వారికెల్ల లగ్గు

ఎప్పుడుచితమె యొరులయింటిపొత్తున నుండఁగ

ఎంతకలేమిఁజేసి యింతు లెప్పాట నపరాధయుతలు

ఏ

ఏటువాటులెంచు నెసక మెసఁగ.

ఏను వానాలెడు సెప్పెదఁ దక్కటివారు. దమతరు చాలుసిలు దారు చెప్పెదరు

ఏనుంగుమోలె నీలావు నీవెఱుంగవు.

ఏమఱి రక్షపాలని మృగేంద్రుని నక్కయుఁ గోలుపుచ్చు.

ఏకాకియుం బదాతియు నయ్యెన్.

ఒ

ఒక చీరికయైనను బంచి యిత్తుమే

ఒడ్డారులకు మార్మలయుమఁ దాఁకుము

ఒకపలుకడ్డఁడుగా నోడివెద

ఒడుపుదప్పిన మహానాగంబునుంబోలె

క

కయ్యంబునదుం గాలుద్రవ్వుట

కౌరవ్యసైన్యము పాఱినటుల నామో మునకఁ జేరితేఁక

కులము లోఁ దలవంపగు కూఁడుగుడుచుట.

కసెంది మగండవు.

కౌతూహలంబు దళుకొత్తెడు చిత్తము

కర్ణదుశ్శాసన మంత్రిత్వంబు గార్యతంత్రి మగునే.

కటకటంబడి.

కాలపాకమురెయ్యె నీనరపతి ప్రకరమునకు

కోలుతెల్లఁబుచ్చినఁ బరగంబులేమిసేయును.

కార్చిచ్చు గఁసిమ్మగతతి కేర్పుకరణి

కూర్మిమెయినిత్తుఁ గంపెలుగోఁకయైన

కర్కటిగర్భంబుకరణి గాత్రిముఁ బ్రవేశ్వెన్.

కుందికుందివగలఁ బొందిపొంది.

కొండకూలినట్లు కూలె

కన్నులఁ నిప్పులురాల

కటకటాయనుచు, నింతపుట్టెఁ జేయనుచు నికనేమి గలదనుచు, నెట్లు సేయుంగలవారమనుచు, నేది తుదియనుచు.

కలకల నవ్వుచు.

కీడుమేలాఁపక యూరకుండె

☞ (సశేషము - మూఁడవభాగము చూడుము.)

మంత్రతంత్రములు:— మంత్రిరత్నాకరములు, మళయాళమంత్రములు, సమ్మోహన శాస్త్రము, సకలమంత్రోపాసనక్రమము వగైరా.

వేదాంతములు:— సీతారామాంజనేయ సంవాదము, శుష్కవేదాంత తమోభాస్కరము, బ్రహ్మవిద్య, కైవల్యనవనీతము, భగవద్గీత, ముముక్షుజనకల్పము, భంహాసేన్‌దాసు తత్వములు, వేమనపద్యములు, శివగీత, సుజ్ఞానరత్నావళి వగైరా.

ఉపనిషత్తులు:— కొలది రకములు.

సంస్కృతకావ్యములు, నాటకములు:— నీతిశాస్త్రములు, భర్తృహరి సుభాషితము, రఘువంశము ఇంకా ఇతరములు.

వ్యాకరణము, అలంకారము:— శబ్దమంజరి వగైరా.

నిఘంటువులు, అమరము:- ఆంధ్రనామ సంగ్రహము, ఆంధ్రపదపారిజాతము, గురుబాలప్రబోధిక వగైరా.

ఆంధ్రగ్రంధములు:— అపూర్వ సంఘసంస్కరణము, భారతము, భాగవతము, రామాయణము, గుప్తభావప్రదీపిక, చాటుపద్య మణిమంజరి, శృంగారకంఠాబరణము, శృంగార రసాలవాలము, శృంగార సావిత్రి వ॥.

శతకములు:— కవిచౌడప్ప శతకము, కన్యకాంబతారావళి, కాళగుణాదర్శనము అను శ్రీ తిరుపతి వెంకటేశ్వర శతకము, పెద్దచ్చు శతకములు, టీకా తాత్పర్య శతకములు వగైరా.

కథలు, వచనములు:— నిజమైన కాశీమజలీ కథలు, కాశీరామేశ్వర యాత్రాదర్పణము, తెనాలిరామలింగని వింత కథలు, నలుగురు పక్షుల కథలు, మదనకామరాజు కథలు మొదలగు చాలారకములు గలవు.

నవలలు:— అనురాగవిపాకము, సుశీలా మైనావతి, రాజమండ్రి, బెజవాడ, చెన్నపట్నము వగైరాలు ఎన్నోవందల నవలలు గలవు.

జీవిత చరిత్రములు: — ఆసియాఖండ విజ్ఞాన రహస్యములు, దేశనాయకుల చరిత్రలు వగైరా.

ఆనందమయములు:— పడకటింటి రహస్యాలు, సతీపతి కుతూహల రహస్యములు వగైరా.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.

జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;

బుర్జుపేట, విశాఖపట్నము.

డ్రామాలు:- బలిజేపల్లి, పానుగంటి, రామనారాయణ, చక్రావధానులు, కోలాచల, చిలకమర్తి, ద్రోణంరాజు, చెన్నపట్నం, కాకినాడ, బెజవాడ, రాజమండ్రి వగైరా ప్రాంతముల ఎన్నోవందల డ్రామాలుకలవు.

కీర్తనలు:- అధ్యాత్మరామాయణము, కబీరుదాసు, భగవన్నామ, రామదాసు, హరిభజన, హరినామ వగైరా కీర్తనలు.

హరికథలు:- అనసూయ, చంద్రహాస, సావిత్రి, పెద్దదాసు, రుక్మాంగద వగైరాలు.

నాటకములు:- ధర్మాంగద, మైరావణ, వంతవేలూరు, ప్రహ్లాదలు, వీరభద్ర. రామ నాటకములు వగైరాలు.

పదములు:- కుశలాయకం, గంగావివాహము, వైకుంఠమహాత్మ్యం, శారదరామాయణము మొదలగునవి.

జంగంకథలు:- కాంభోజ, కామమ్మ, బొబ్బిలి, బాలనాగమ్మ, కుమ్మరి గుండయ్య వగైరా.

యక్షగానములు:- కపటవేశ్యా నాటకము, రుక్మాంగద, గరుడాచలము వగైరా.

పాటలు:- ఊర్మిళాదేవి. తులసిగోవిందము. పడవపాట. మేలుకొలుపులు. విచిత్ర విడికథ పవాలు. లడ్డూ. పకోడి సంవాదం చెన్నపట్నం. బెజవాడ, రాజమండ్రి. మొదలగునవి.

ద్విపదలు:- బాలభాగవతము. నలచరిత్ర. వగైరాలు.

సంగీతములు:- గాయనగాయనీయ పారిజాతము. సంగీతసర్వార్థసారసంగ్రహము. గానవిద్యావినోదిని. గట్టుపల్లివారివి మొదలగునవి.

వైద్య గ్రంథములు:- బాహటము. చింతామణి. ప్రసిద్ధఆంగ్లేయఔషధయోగములు. వైద్యనిఘంటువులు. శుశ్రుతశారీరస్థానం చెన్నపట్నం. రాజమండ్రి. బెజవాడ తదితర ప్రాంతముల వైద్య గ్రంథములు చాలకలవు.

జ్యోతిష గ్రంథములు:- కాలచక్రం. బృహజ్జాతకం. చెన్నపట్నం. బెజవాడ. రాజమండ్రి. కాకినాడ తదితర ప్రాంతముల వగైరా ఎన్నోకలవు.

ఆటలు, పాకశాస్త్రములు, ఫారుసులు. వర్తక మర్మములు మొదలగునవి.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ. బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79. బొడ్డురామయ్యగారి సందు;
బుర్జుపేట. విశాఖపట్నము.

బృహజ్జాతకము	2-0-0 గ్లేజు 3-0-0
కాలచక్రము	1-0-0 గ్లేజు 1-8-0
జ్ఞానప్రదీపిక అను మళయాళ ప్రశ్నలు	వెల 5-0-0
తిలకఫల విజ్ఞానమను పుట్టుమచ్చల ఫలము	0-3-0
కేరళపంచపక్షిప్రశ్న శాస్త్రము	0-8-0
రసయోగ రత్నాకరము	2-0-0
సుశ్రుత శారీరస్థానము	2-8-0
సర్పశాస్త్రము	0-8-0
షర్బత్ పాక రత్నావళి	0-6-0
సహదేవ పశుచికిత్స	0-6-0
వైద్య శతశ్లోకి	0-4-0, 0-6-0
అనుపాన మంజరి	0-8-0
నాడీనిదానము తాత్పర్యం	0-4-0
నాడీజ్ఞానము	0-4-0
బ్రహ్మవిద్య	0-2-0
శుద్ధ వేదాంత తమోభాస్కరము	3-0-0
సీతారామాంజనేయ సంవాదము సంగ శేషాచలశాస్త్రిగారి ఆంధ్రటీకా తాత్పర్య విశేషార్థ సమన్వితము	వెల 3-8-0 గ్లేజు 6-0-0
కైవల్యనవనీతము	5-8-0
ధ్యానామృతం	0-6-0
సమ్మోహనశాస్త్రము అందు అదృష్టరాజము	1-8-0
అభ్యాసన చక్రము	0-4-0

వేదాంత భక్తికీర్తనలు	0-1-0
యాజుషప్రయోగ చింతామణి	2-0-0
వ్రతచూడామణి	2-0-0
సకల మంత్రోపాసనక్రమము	0-6-0
దేవీస్తోత్రకదంబము	0-8-0
శివస్తోత్రామృతం	0-4-0
కవిచౌడప్ప శతకం	0-2-0
కల్కిపురాణము	0-12-0, 1-4-0
తెనాలిరామలింగని కథలు	0-4-0
రంగదాసు భజన కీర్తనలు	0-4-0
సుశీల మైనావతి	0-8-0
మరకతవల్లి	0-10-0
శమంతసేన	0-4-0
దొరికితివిరా దొంగ	0-6-0
నేనే దొంగను	0-8-0
విషాద వాసంతిక	0-6-0
వలపుల మడుగు	0-4-0
శకుంతల జనన నాటకం	0-8-0
వైకుంఠ మహాత్మ్యం	0-8-0
ఉషాకళ్యాణం బాణాసురయుద్ధం	0-12-0
కపటవేశ్యా నాటకం	0-10-0
మైరావణ నాటకం	0-8-0
ధర్మాంగద నాటకం (పాలుట్ల)	0-6-0
ఉషా నాటకం (తిరునగరు)	0-4-
వీరభద్ర నాటకం త్వరకవి	0-10-
పడకటింటి రహస్యాలు	1-0-0

ఇంకా అనేక రకములు గలవు.

☞ కాలమానపరిస్థితుల ననుసరించి ధరలు మారుచుండును.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;
బుర్జుపేట, విశాఖపట్నము.

నవీన ప్రింటర్సు. విశాఖపట్నం. 9-11-51.